క్లుప్తంగా

నేడు కొండూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

పెనగలూరు : మండలంలోని కొండూరు సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యేలు రాక

పుల్లంపేట : మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లెలో జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి నేడు (గురువారం) రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హాజరుకానున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

హెల్మెట్ తప్పనిసరి

రామాపురం : ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని మండల ఎస్ఐ కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్రవాహనదారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాన్ని నడపరాదన్నారు.

నేడు ఒంటిమిట్టకు మేడా

ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో గురువారం 5000 మందితో జరగబోవు శ్రీరామ నామ సంకీర్తన కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి హాజరవుతారని బుధవారం ఆయన పార్టీ కార్యాలయం నుంచి అధికారికంగా తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ భక్తులు ప్రతి ఒక్కరూ శ్రీరామ నామ సంకీర్తనలు చేసి ధన్యులు కావాలని పిలుపునిచ్చారు.

లంకమలలో కూంబింగ్

సిద్దవటం : లంకమల అభయారణ్యంలో బుధవారం కూంబింగ్ నిర్వహించామని సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాతూ సిద్దవటం రేంజి పరిధిలోని సిద్దవటం, కొండూరు, గొల్లపల్లి, రోళ్ళబోడు అటవీ ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాలను అరికట్టేందుకు స్మగ్లర్ల కోసం ఈ కూంబింగ్ నిర్వహించామన్నారు. స్క్వాడ్ రేంజర్ నయీం అలీ, డిప్యూటీ రేంజర్ కె.ఓబులేసు, కడప ఎఫ్ఎస్ఓ స్క్వాడ్ నాగరాజు, ఎఫ్‌బీఓ రాజశేఖర్‌రెడ్డి, ఏబీఓ హైమావతి పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : ప్రగతిశీల విద్యార్థి సంఘం (పీఎస్‌యూ) రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పీఎస్‌యూ నేతలతో కలసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నూతన విద్యా విధానం కారణంగా రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయన్నారు. ఫలితంగా పేద, మధ్యతరగతి పిల్లలు విద్యకు దూరమయ్యారన్నారు. నెల్లూరు నగరంలో నవంబరు 9, 10 తేదీలలో నిర్వహించే మహాసభలకు విద్యార్థులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలంటూ కోరారు.

'సెలవులను పాటించని పాఠశాలలు'

రాయచోటి అర్బన్ : పట్టణంలోని నవోదయ, సైనిక్ పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ సెలవు దినాలను పాటించడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కోటేశ్వరరావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు ప్రకటించిన దసరా సెలవులను రాయచోటిలోని నవోదయ, సైనిక్ స్కూళ్ల యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నా రన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సెలవు దినాల్లో తరగతుల నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నేతలు నారాయణ, ఠాగూర్, రెడ్డిశేఖర్, మణికంఠలు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలుకు పోరాటం

రాయచోటి అర్బన్ : జీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతి (ఓపీఎస్)ని అమలు చేయాలని అన్నమయ్య జిల్లా యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం వారు కలెక్టరేట్ నిర్వహించే నిరవధిక నిరసన దీక్షలకు సంబంధించిన కరపత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట విడుదల చేశారు.

అలంకార మూర్తి.. ఆధ్యాత్మిక దీప్తి

అంతటా శవన్నవరాత్రి ఉత్సవాల శోభ శోభాయమానంగా సాగుతుంది. సాయంత్రం కాగానే పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు అమ్మవారి ఆలయాలకు తరలివస్తున్నారు. దీంతో ఆలయాల వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి ఆలయాలు ఉన్న ప్రాంతాలు భక్తులతో నిండిపోతున్నాయి. ప్రత్యేక అలంకరణల్లో ఉన్న అమ్మవార్లను దర్శించుకుని పునీతులు అవుతున్నారు. ఆలయాలు వద్ద ఎన్‌సీసీ కేడెట్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భక్తులకు సేవలందిస్తున్నారు.

– రాజంపేట టౌన్


మహాలక్ష్మీ దేవి అలంకారంలో కాళికాంబ దేవి


రాయచోటి టౌన్: గజలక్ష్మి అలంకరణలో భద్రకాళి


చిట్వేలి: శ్రీ గజలక్ష్మీ దేవిగా కన్యకాపరమేశ్వరి


లక్కిరెడ్డిపల్లె: మహాలక్ష్మిగా సర్వమంగళాదేవి


రాజంపేట టౌన్: భక్తులతో నిండిపోయిన అమ్మవారిశాల


రాయచోటిలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


రాజంపేట టౌన్: ధనలక్ష్మీదేవిగా మారెమ్మ


రాజంపేట టౌన్: కృష్ణమూర్తి అలంకారంలో..


రాయచోటి టౌన్: పార్వతీ దేవిగా వాసవీమాత


ఒంటిమిట్ట: గజలక్ష్మీదేవిగా కన్యకా పరమేశ్వరి


సంబేపల్లె: మహాలక్ష్మీ అలంకారంలో నల్లగంగమ్మ


నందలూరు అమ్మవారిశాలలో కృష్ణమూర్తి అలంకరణ


రాజంపేట టౌన్: ధనలక్ష్మీదేవిగా వీరచౌడేశ్వరి


రామాపురం: శ్రీ గజలక్ష్మి దేవిగా వాసవీ మాత

ఆసరాగా ఉన్నాం.. అండగా నిలవండి

రాయచోటి అర్బన్ : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని ఎస్ఎన్‌కాలనీ – 2 సచివాలయం పరిధిలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ పి.దశరథరామిరెడ్డి, వీరభద్రాలయ చైర్‌పర్సన్ పి.విజయమ్మలతో కలసి ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎన్‌కాలనీ, అజీమ్ బంగ్లా, గవర్నర్ ఫంక్షన్ హాల్, రాజారెడ్డినగర్, వెంకటేశ్వర దేవాలయం వీధి, చిత్తూరు మెయిన్‌రోడ్డు, కెజీఎస్ ఫంక్షన్ హాల్ ఏరియాలలో ఆయన గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అందరికి వివరించారు. అర్హత ఉండి ఇప్పటికీ సంక్షేమ పథకాలు రాని వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు.

అక్క చెల్లెమ్మలకు అండగా వైఎస్ఆర్ ఆసరా

అక్క చెల్లెమ్మలకు అండగా వైఎస్ఆర్ ఆసరా పథకం నిలిచిందంటూ శ్రీకాంత్‌రెడ్డి ఎదుట పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు శ్రీకాంత్‌రెడ్డితో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు మహిళలను తమ సభలు, సమావేశాలకు పెద్ద ఎత్తున తరలించుకున్నారే తప్ప తమకు లబ్ధి చేకూర్చింది ఏమీలేదన్నారు. డ్వాక్రా అక్కాచెల్లెమ్మలను లక్షాధికారులు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సమాజ పరిస్థితులకు అనుగుణంగా మహిళల్లో మార్పులు రావాలని, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు జగనన్న ప్రభుత్వం మల్టీ నేషనల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని శిక్షణ ఇచ్చి వ్యాపార రంగాలలో అభివృద్ధిని సాధించేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే చెప్పారు. అన్ని కులాల ప్రజల కోసం 23 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశామని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం చారిత్రక అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలవాలంటూ ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, వైస్ చైర్మన్ రియాజుర్ రహిమాన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు హబీబుల్లాఖాన్, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్, జానం రవీంద్ర, సుగవాసి ఈశ్వర్, గౌస్‌ఖాన్, రియాజ్, సుగవాసి శ్యామ్, విక్కీ దేవేంద్ర, అశోక్‌రెడ్డి, సంజీవయ్య, జగదీష్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జునలు పాల్గొన్నారు.


మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

మంచి జరగాలంటే మళ్లీ జగనన్నే రావాలి

పేదల కష్టాలు తెలిసిన నాయకుడు మన సీఎం వైఎస్ జగన్ : ప్రభుత్వవిప్ కొరముట్ల

రైల్వేకోడూరు : పేదలకు మంచి జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాగుండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. అలాంటి మంచిచేసే నాయకుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. ప్రజా సమస్యలు తీర్చే లక్ష్యంతోనే జగనన్న ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించేందుకే ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం అని పేర్కొన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామాలవారీగా ప్రతి ఇంటికి వెళ్లి నాలుగున్నరేళ్ల కాలంలో జగనన్న చేసిన మంచిని వివరించి, వారి మద్దతు కోరాలని సూచించారు. ప్రజలకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సీనియర్ నాయకుడు కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, నియోజకవర్గ పరిశీలకుడు పులి సునీల్‌కుమార్, సుధాకర్‌రాజు, సుబ్బరామరాజు, మందల నాగేంద్ర, ముజీబ్, జి.ప్రశాంతి, జెట్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ శివసాయి, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, సీహెచ్.రమేష్, మురళి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

ఏపీఎండీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ఓబులవారిపల్లె : మంగంపేట ఏపీఎండీసీలో ఔట్ సోర్సింగ్, ట్రైనీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు బుధవారం చిత్తూరు జిల్లాలోని పులిచెర్ల గ్రామంలో గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిలకు వినతిపత్రం అందించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఎన్నో సంవత్సరాల నుంచి సమాన పనికి సమాన వేతనం కోసం ఎదురు చూశారని, సమస్యను పరిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా కొన్ని లోటు పాట్లు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలంటూ మంత్రికి కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించినట్టు కార్మిక నాయకులు తెలిపారు. పోరాట కమిటీ జేఏసీ సలహాదారు చంద్రశేఖర్, కన్వీనర్ ఆర్.వెంకటేష్, కో–కన్వీనర్ అరుణావతి, కార్మికుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు 'సంజీవని'

రైల్వేకోడూరు అర్బన్ : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు సంజీవని అని బుధవారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని రెడ్డివారిపల్లి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైస్‌ఎంపీపీ రామిరెడ్డిధ్వజారెడ్డి, పార్టీ స్టేట్ ఎక్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమణవర్మలతో సందర్శించారు. రోగులతో మమేకమై వారికి అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరాతీశారు. జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్‌రాజు, శ్రీకారపుశివయ్య, తొండం రాజేంద్ర, తుమ్మల సురేష్, రాజగోపాల్, నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

నందలూరు (రాజంపేట) : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో మెరుగైన వైద్యం అందిస్తూ వైద్య చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం సృష్టించారని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం లేబాక గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ సౌభాగ్యమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మేడా, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి , ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సిపి మండల పార్టీ అధ్యక్షులు అన్నం నాగేంద్ర, ఓట్స్ శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షావల్లి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యం

రాజంపేట టౌన్ : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తెలిపారు. మండలంలోని మిట్టమీదపల్లె గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఇంటిముంగిటకే వైద్య సేవలు అందించే ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. అనంతరం ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ఆరా తీశారు. చొప్పా ఎల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, కురపాటి వెంకటేశ్వర్లునాయుడు, ఈంద్రాతి మౌనిక, బొల్లినేని లక్ష్మీనారాయణ నాయుడు, దాసరి పెంచలయ్య పాల్గొన్నారు.

పుల్లంపేట : మండలంలోని వత్తలూరు గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ ఎం.శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఇంటి వద్దనే వైద్యం అందింస్తున్నారన్నారు. వత్తలూరు గ్రామ పంచాయతీలో 300 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ హైదర్‌వలి పేర్కొన్నారు. బుధవారం నీలకంఠావుపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. వైద్యాధికారి విజయ్‌కుమార్, సర్పంచ్ పఠాన్ అయూబ్‌ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, ఇలియాజ్, ఫిరోజ్, అలీఖాన్, వెంకటసుబ్బారెడ్డి, సహదేవరెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తంరెడ్డి, రఫీ, జమీల్, బాబు, ఆజాద్‌ఖాన్, ఇషాక్‌బాషా, సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు. వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


రాజంపేట టౌన్: మెడికల్ కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి


రైల్వేకోడూరు అర్బన్: కార్యక్రమంపై మహిళల వద్ద ఆరా తీస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు


పుల్లంపేట: వైద్య పరీక్షలు చేస్తున్న డా. రామసుబ్బారెడ్డి

బాల్య వివాహాలను అరికడదాం

చిట్వేలి : వెలుగు, ఐసీడీఎస్‌ల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి బాల్య వివాహ రహిత మండలం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శేషంరాజు, ఐసీడీఎస్ గ్రేడ్–2 సూపర్‌వైజర్ సురేఖ రాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, వెలుగు సీసీలు, వీఓఏలు, పోలీసులు పాల్గొన్నారు.

చిన్నమండెం : బాల్య వివాహ రహిత దేశాన్ని నిర్మిద్దామని తహసీల్దార్ కృష్ణానాయక్, ఎంపీడీఓ దివ్యలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.


చిన్నమండెం: మానవహారంగా నిలుచుని ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు తదితరులు

గ్రంథాలయం ఓ విజ్ఞాన కేంద్రం

వీరబల్లె (రాయచోటిటౌన్) : గ్రంథాలయం అంటే ఓ విజ్ఞాన కేంద్రమని గ్రంథాలయ అధికారి రెడ్డిశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన వీరబల్లె కేంద్రంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో సమయాన్ని వృథా కానీయకుండా ఎక్కువ సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించాలని సూచించారు. గ్రంథాలయం అంటే ఒక పెద్ద విజ్ఞాన కేంద్రమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించారు. విజ్ఞానంతో పాటు వినోదాన్ని పంచే అనేక రకాల పుస్తకాలు ఇక్కడ లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్‌కు ఘన సన్మానం

పెనగలూరు : రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిని పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ పదవి కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందడంతో కొండూరులో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు పంజం సుకుమార్ రెడ్డి కొండూరుకు వెళ్లి అజయ్ రెడ్డి దంపతులను, మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మలను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.


కొండూరు అజయ్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

మాలల అభివృద్ధే లక్ష్యంగా పోరాటాలు

రాజంపేట రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని వారి హక్కుల కోసం పోరాటాలు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బీలో బుధవారం ఆ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం చవనవారిపల్లె జీపురం గ్రామానికి చెందిన మోడపోతుల కిరణ్‌కుమార్‌ను మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సమావేశంలో లాయర్ జల్లి నారాయణ, నాగ సుబ్బయ్య, శివరాం, హరిబాబు, చంద్రమోహన్, కన్నయ్య, శ్రీను పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయండి

వీరబల్లె (రాయచోటి టౌన్) : సోలార్ ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు సంబంధించిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డి జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌కు వినతి పత్రాన్ని అందించారు. బుధవారం ఆయన వీరబల్లె మండలం వంగిమళ్ల గ్రామ ప్రజలతో కలసి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన భూ సర్వేలో డీకేటీ పట్టాలు, అనుభవంలో భూములున్న రైతులకు న్యాయం జరగలేదన్నారు. సమగ్రంగా భూ సర్వే నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ రీ నోటిఫికేషన్ ఇచ్చి తానే స్వయంగా పర్యటించి రైతులందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారు.